ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 పేజీలు 8

విజయనగరం పార్వతీపురం మన్యం

ఉత్తరాంధ్రను దోచుకున్నారు

- అధికారంలోకి వస్తే పాలకొండను బంగారు కొండ చేస్తాం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

సభకు హాజరైన జనసేన శ్రేణులకు అభివాదం చేస్తున్న పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-పాలకొండ

ఉత్తరాంధ్రను రెడ్డిలు దోచుకున్నారని, పూర్తిగా ఇసుకదందా, భూ కబ్జాలు, మైనింగ్ యాఫియాలకు నిలయమైందని, ఈ అవినీతి అక్రమాలను తరిమికొట్టాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పాలకొండ విచ్చేశారు. తొలుత విపి రాజుపేట జంక్షన్ వద్ద హెలికాప్టర్ దిగిన పవన్ కల్యాణ్ అక్కడి నుంచి రోడ్ షోలో వడమ జంక్షన్‌కు చేరుకున్నారు. అనంతరం అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో అవినీతికి వైవి సుబ్బారెడ్డి, మిథిన్ రెడ్డిలు సూత్రదారులన్నారు. తాను ఒక ఉద్యోగి కొడుకునని, ఉద్యోగస్థులు కష్టాలు తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిపిఎస్‌కు ప్రత్నామ్యాయం చర్యలు చేపడతానని అన్నారు. శ్రీకాకుళం యాస, భాష తనకు ఎంతో ఇష్టమని, ఉత్తరాంధ్ర పాటలు పాడి ఆలరించారు. రూ.25 కోట్లు ప్రజాధనాన్ని ఈ ప్రభుత్వం వృథా చేసిందని, రంగులు వేయడానికి ఖర్చు చేసిన డబ్బులతో సాగునీటి ప్రాజెక్టులు జీవనాధారమైన తోటపల్లి, జంపరకోట ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఆయన మాట్లాడుతున్న (మిగతా..3లో)

ప్రభుత్వం ఇళ్ల వద్ద పింఛను డబ్బులు ఇవ్వకుండా డిబిటి విధానం ద్వారా వారి అకౌంట్లలో డబ్బులు జమ చేయడంతో పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు మండుటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 9గంటలకే బ్యాంకులకు చేరుకొని గంటల తరబడి వేచి ఉంటున్నారు. తమకు డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు నానా యాతనలు పడుతున్నారు. ప్రభుత్వం తెచ్చిన ఈ విధానంపై మండిపడుతున్నారు.

పింఛను కోసం.. పడిగాపులు

- బ్యాంకుల్లో అష్టకష్టాలు పడిన వృద్ధులు
- చాలా మంది అకౌంట్ల నిర్వహణలో లేక అగచాట్లు
- ఫింగర్ ప్రింట్లు పడక మరికొంతమంది ఇబ్బందులు
- విత్‌డ్రా ఫారం నింపేందుకూ డబ్బులు వసూలు

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

ఏజెన్సీలో పింఛను లబ్ధిదారులకు పడిగాపులు తప్పడం లేదు. గురువారం ఉదయం ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిశిఖర గ్రామాల నుంచి పింఛను డబ్బులు కోసం మండల కేంద్రంలో ఉన్న బ్యాంకులకు రావడానికి అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది. ఉదయం 8 గంటల నుంచే పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు మండుటెండలో బారులు తీరుతూ కనిపించారు.

వేపాడ : పింఛన్ల కోసం మండుటెండలో బ్యాంకులకు వెళ్లేందుకు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కస్టమర్ సర్వీసు పాయింట్ల వద్ద పింఛను డబ్బుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఉదయం నుంచే కొంతమంది బ్యాంకు వద్ద పడిగాపులు కాశారు.

రామభద్రపురం : పింఛను కోసం మండుటెండలో వృద్ధులు బ్యాంకులకు రావడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంతో (మిగతా..2లో)

పింఛను కోసం బ్యాంకుకు వచ్చిన వృద్ధురాలు

రామభద్రపురంలో పడిగాపులు కాస్తున్న వృద్ధులు

తృతీయ వర్ధంతి

మీరు మా నుండి దూరమై రెండు సంవత్సములు గడిచిననూ మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు మా భవిష్యత్‌ను నిర్మించిన మీ కృషి మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి. కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మిమ్ములను మనస్ఫూర్తిగా స్మరించుకుంటూ... మీకు ఇవియే మా విప్లవ జోహార్లు

కీ॥శే॥ కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి గారు
సిపిఎం జిల్లా కార్యదర్శి, పార్వతీపురం
జననం : 20-6-1964 మరణం : 3-5-2021

మీ ధర్మపత్ని: రెడ్డి శ్రీదేవి
ఐద్వా జిల్లా కార్యదర్శి, పార్వతీపురం

పెద్దకుమారులు - కోడలు - మనుమరాలు
ఆర్.ఉదయ్‌కుమార్ - వందన - దివ్యాన్న
చిన్నకుమారుడు : ఆర్.కిరణ్‌కుమార్

తమ్ముడు - మరదలు
రెడ్డి సత్యన్నారాయణ - పార్వతి
కుమారులు:- క్రాంతి కుమార్, కిశోర్‌కుమార్

చెల్లి - బావ
పైల గోవిందమ్మ - కాశీవిశ్వనాథ్
మేనకోడల్లు - తమ్ముల్లు
ఆర్.తులసి - సత్యన్నారాయణ
వసంతల స్వాతి - ధనంజయనాయుడు
వాకాడ ఝాన్సీ - రవి

మామయ్య : ఉడమల క్రిష్ణమూర్తి నాయుడు
మరదలు - తోటల్లుడు
చౌక్కాపు అరుణ - పారంనాయుడు
కుమారుడు: అశోక్‌వర్ధన్ కుమార్తె: అలేఖ్య

వీరకత్తి :- ఉడమల రాధాకుమారి W/o లేటు వెంకటరమణ మేనకోడలు :- హిమంబిందు
బావమరిది :- ఉడమల శ్రీధర్ నాయుడు - రాజ్యలక్ష్మి, మేనల్లుడు :- నివాస్ (బాలు), లికిత సాయి (చంటి)

మరియు కుటుంబ సభ్యులు

విజయనగరంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

జగన్‌ది దుర్మార్గ పాలన

ఓటుతో బుద్ధి చెప్పాలి : బాలకృష్ణ

ప్రజాశక్తి-చీపురుపల్లి/విజయనగరం కోట

దుర్మార్గమైన పాలనతో ప్రజలను అనేక విధాలా ఇబ్బందులకు గురిచేసిన వైసిపిని ఎన్నికల్లో ఓటు అనే పోటుతో మట్టి కరిపించాలని సినీనటుడు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చీపురుపల్లి, విజయనగరంలోని గంటస్తంభం వద్ద జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో టిడిపి ఎమ్‌పి, ఎమ్మెల్యే అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, కిమిడి కళావెంకటరావు, పి.అదితి (మిగతా..3లో)

తృతీయ వర్ధంతి

కార్మిక, కర్షక హక్కులకై అలుపెరగని పోరాట యోధుడు కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి గారికి ఇవే మా ఉద్యమ జోహార్లు మీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం.

కీ॥శే॥ కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి గారు
సిపిఎం జిల్లా కార్యదర్శి, పార్వతీపురం మన్యం జిల్లా

బంటు దాసుబాబు
మాజీ సర్పంచ్, అడ్డాపుశీల, సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు,
ఆల్ ఇండియా కిసాన్ మోర్చ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

శిక్షణ తరగతుల పరిశీలన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి ఇస్తున్న శిక్షణా తరగతులను నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా గురువారం పరిశీలించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నేపథ్యంలో ఇస్తున్న ఈ శిక్షణ చాలా కీలకమన్నారు. ట్రైనింగ్‌లో అధికారులు నేర్చుకున్న విషయాల గురించి తెలుసుకున్నారు. ఎన్నికలు సమర్థవంతంగా జరగాలంటే పోలింగ్ సిబ్బంది పూర్తిస్థాయిలో శిక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఓ ఎం. నూకరాజు, ఎఆర్‌ఓ డి.ధర్మరాజు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - మెంటాడ

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ దేవి కోరారు. మండలంలోని కొండలింగాల వలసలో గురువారం ఆ గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ ముందు రోజు నుంచీ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు కోరారు. గురువారం పట్టణంలో ఎల్‌ఐసి కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటు ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జగన్నాథం, ఎఒ సన్యాసినాయుడు, సీనియర్ ఏజెంట్ డి.నారాయణరావు, ఎల్‌ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇవిఎంల కమిషనింగ్

ప్రజాశక్తి - బొబ్బిలి

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌లో శుక్రవారం ఇవిఎంలను కమిషనింగ్ చేయనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.సాయిశ్రీ చెప్పారు. గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 264 పోలింగ్ కేంద్రాలకు 319 ఇవిఎంలు వచ్చాయని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంలు కమిషనింగ్ చేస్తామన్నారు. ఇవిఎంలు, వివి ప్యాట్లపై అభ్యర్థుల గుర్తులు అమర్చనున్నట్లు చెప్పారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు ఎన్ని ఇవిఎంలు అవసరం, వాటి పని విధానాన్ని టెస్ట్ చేసినట్లు చెప్పారు. నేడు శుక్రవారం వెయ్యి మందికి మాక్ పోల్ నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 1900 మంది పిఒలు, ఎపిఒలు ఉన్నారని చెప్పారు..

రేపు విద్యుత్తు అంతరాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 4న విద్యుత్ అంత రాయానికి వినియోగదార్లు సహకరించాలని సబ్ స్టేషన్ ఎఇ పిచ్చయ్య కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ నిమిత్తం జరుగు పనుల కారణంగా పారశాం రూరల్ ఫీడర్11కెవి పరిధిలో ఈ నెల 4న పారసాం, చంద్రం పేట, టెక్కలి, చిన బూరాడ పేట, పెద బూరాడ పేట, గెద్ద పేట, నడుపూరు, భూపాలపురం, ఆనందపురం, తుమ్మల పేట పరిధి గ్రామాలు, కొండవెలగాడ 11కెవి ఫీడర్ పరిదిలో కొండ వెలగాడ, ఎల్‌ఎన్ పురం, ఆక్సిజన్ వెలీ, పిసిఆర్ హరివిల్లు, సెంచురియన్ యునివర్సిటీ, జెహెచ్‌సి కాలనీ, ఎంఆర్ లేఅవుట్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

'మేనిఫెస్టో పట్ల మహిళల హర్షం'

ప్రజాశక్తి - నెల్లిమర్ల

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి మ్యానిఫెస్టోపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని విజయనగరం పార్లమెంట్ మహిళా అధ్యక్షులు సువ్వాడ వన జాక్షి తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు మహిళలూ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి మ్యానిఫెస్టో జనరంజకంగా ఉందని మహిళ ప్రాధాన్యంగా అంశాలు మ్యానిఫెస్టోలో పొందుపరచడం మహిళల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చిల్ల పద్మ, పార్లమెంట్ మహిళ అధికార ప్రతినిధి కింతడ కళావతి, కార్యదర్శి లెంక హైమావతి, నగర పంచాయతీ మహిళ అధ్యక్షురాలు రెడ్డి సంతోషి, నెల్లిమర్ల మండల అధ్యక్షురాలు యడ్ల లక్ష్మీ, కౌన్సిలర్ మజ్జి అన్నపూర్ణ, ముడిమంచి లక్ష్మి, కాళ్ళ సత్యవతి, పొడుగు కృష్ణవేణి, చందక గౌరి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపివి బూటకపు హామీలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- దెంకాడ

జగన్ అంటేనే నమ్మకమని, టిడిపివి బూటకపు హామలని వాటిని ఎవరూ నమ్మొద్దు అని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పెద్ద తాడివాడ పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్ము నాయుడు, నాయకులు పతివాడ కృష్ణవేణి, పిఎస్‌సిఎస్ చైర్మన్ వంగలి కనక సింహాచలం, ఎంపిటిసి గాదిపల్లి రమేష్, ఎమ్మెల్యే తనయుడు మణిదీప్ నాయుడు, ప్రదీప్ నాయుడు, ఎమ్‌పి బెల్లాన తనయుడు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం: మండలంలోని చాకివలసలో ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు ప్రచారం నిర్వహించారు. తాను చేసిన అభివృద్ధిని చూసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కందుల రఘుబాబు, ఉప్పాడ సూర్యానారాయణ రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నడుపూరు శీను, రాము, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి 80 కుటుంబాలు చేరిక

పూసపాటిరేగ: మండలంలోని పతివాడ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు సమక్షంలో టిడిపి, జనసేనకు చెందిన 80 కుటుంబాలు వైసిపిలో చేరాయి. జిల్లా వైసిపి కోశాధికారి కందుల రఘుబాబు, వైసిపి మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, వైస్ ఎంపిపి అల్లాడ రమేష్, జెసిఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, పతివాడ సూరిబాబు, నారాయణరావు, సత్యం, అప్పలస్వామి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం: ప్రచారంలో మాట్లాడుతున్న బడ్డుకొండ

వైసిపిలోకి మాజీ సర్పంచ్

తెర్లాం : మండలంలోని చీకటిపేట పంచాయతీ మోదుగువలసకు చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి కృష్ణమూర్తి టిడిపిని వీడి, తన అనుచరులతో కలిసి వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆయనకు పార్టీ కండువా వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రెడ్డి దాలినాయుడు, ఈదుబిల్లి వెంకట నాయుడు, రెడ్డి నవీన్, గుల్లిపిల్లి గణేష్, సీరపు భాస్కరరావు, రేగిడి రేగయ్య పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలొచ్చినా మళ్లీ సిఎం జగనే

బొబ్బిలి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే శంబంగి స్పష్టంచేశారు. పట్టణంలోని 5, 6వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు.

టిడిపి మేనిఫెస్టో.. పెద్ద బూటకం

బాడంగి: టిడిపి, జనసేన విడుదల చేసిన మేనిఫెస్టో పెద్ద బూటకమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆక్షేపించారు. మండలం లోని రావివలస, గూడెపువలస, ఆకులకట్ట, రామచంద్ర పురం, తదితర గ్రామాల్లో కుమారుడు శంబంగి శ్రీకాంత్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెపువలసకు చెందిన పలు కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.వెంకట్ నాయుడు, తెంటు మధుసూదన్, మరిపి శంకర్‌రావు, ఆవు సత్యనారాయణ, జెడ్‌పిటిసి పి.రామారావు, ఎంపిపి బోగి గౌరి, పాల్గొన్నారు.

బాడంగి: మహిళకు పథకాల గురించి వివరిస్తున్న శంబంగి

నేడు ఎమ్మెల్యే ప్రచారం

భోగాపురం : మండలంలోని మూడు పంచాయతీలలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు శుక్రవారం ప్రచారం చేయనున్నారని వైసిపి మండల అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. రామచంద్రపేట, పెద్ద కొండరాజుపాలెం, భోగాపురం పంచాయతీలలో ప్రచారం చేయనున్నారని చెప్పారు. భోగాపురం లో జరిగే ర్యాలీకి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్‌పి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ హాజరుకానున్నారని అన్నారు. అందుకు మండలంలోని నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

పింఛను కోసం పడిగాపులు

(మొదటిపేజీ తరువాయి)

పాటు ఆరికతోట, కొట్టక్కి పాయింట్ల వద్ద పింఛను దారులు క్యూ కట్టారు. మండల కేంద్రంలోని బిసి పాయింట్ వద్ద స్థానిక ఎస్‌బిఐ మేనేజర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో త్వరిత గతిన పింఛను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే చాలా మంది వృద్ధులకు అకౌంట్లు నిర్వహించక పోవడం, ఆధార్ అనుసంధానం కాక పోవడం, ఫింగర్ స్కానర్ వద్ద ఫింగర్ పడకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఎంపిడిఒ ఈశ్వరమ్మ, సిబ్బంది పింఛన్ల పంపిణీని పరిశీలించారు.

సాలూరు : పట్టణంలోని పలు బ్యాంకుల వద్ద గంటల తరబడి నిరీక్షించిన తర్వాత డబ్బులు తీసుకుని ఈసురోమని వెనుదిరిగారు. పాచిపెంట మండలం విశ్వనాథ పురం, మంచాడవలస, సాలూరు మండలం నెలిపర్తి, జీగిరాం, పురోహితుని వలస గ్రామాల నుంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ల కోసం పట్టణానికి ఆటోల్లో చేరుకున్నారు.

సాలూరు రూరల్ : పింఛన్ల కోసం వృద్ధులు బ్యాంకుల వద్ద ఉదయం 9 గంటల నుంచే పడిగాపులు కాశారు. మామిడిపల్లిలోని విశాఖ గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంకు వద్ద వృద్ధులు గంటల తరబడి వేచి ఉన్నారు.కొందరికి తమ అకౌంట్లలో డబ్బులు పడకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. కొందరి బ్యాంకు అకౌంట్లు కాలం చెల్లడంతో డబ్బులు పడలేదని తెలుసుకొని ఏమీ చేయాలో పాలుపోక ఇబ్బంది పడుతున్నారు.

రేగిడి : మండల కేంద్రంలోనిఆంధ్ర బ్యాంకు, దేవుదళ స్టేట్ బ్యాంకు వద్ద సామాజిక పింఛనుదార్లు క్యూ కట్టారు. రాజాం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెన్షన్ కోసం లబ్ధిదారులు వెళితే బ్యాంకులో పెన్షన్ ఇవ్వడం జరగదని చెప్పి పంపించేశారు. స్తున్నారు.. ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో పెన్షన్ దారులు ఎండలో తిరిగి వడదెబ్బకు గురై అస్వస్థతకు గురైన సంఘటనలు కనిపించాయి. డబ్బులు తీసుకునేందుకు విత్‌డ్రా ఫారం నింపేందుకు 20 నుంచి 50 రూపాయల వరకు అక్కడి సిబ్బంది తీసుకుంటున్నారు.

Format C-1

Declaration about Criminal Cases

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name and address of candidate:
ADITI VIJAYALAKSHMI GAJAPATHI RAJU PUSAPATI
No. 5 Bungalow, Kusuma Gajapathi Nagar,
Cantonment, Vizianagaram-535 003.

Name of the Political party : TELUGU DESAM PARTY.

Name of the Election : Andhra Pradesh State Legislative Assembly 2024.

Name of the Constituency : 18-VIZIANAGARAM.

I, Aditi Vijayalakshmi Gajapathi Raju Pusapati a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

S. No	FIR No. with name and address of Police Station concerned	Case No. with name of the court	Section(s) of concerned Acts/Code involved (give No. of the Section, e.g. Section... of IPC, etc.)	Case status.
1	FIR No.5/2021 I Town, Vizianagaram.	CC/1834/20 21 AJFCM Court, Vizianagaram.	Section 285, 283, 341, 332, 353 R/W. 34 IPC.	For Trial.
2	FIR No. 19/2020 I Town, Vizianagaram.	Not applicable.	151 Cr. PC Preventive Arrest.	Not applicable.

(B) Details about cases of conviction for criminal offences:

Sl.	Name of the Court & Date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- ADITI VIJAYALAKSHMI GAJAPATHI RAJU PUSAPATI
Telugu Desam Party MLA Contesting Candidate 2024
18-VIZIANAGARAM

జగన్‌ది దుర్మార్గ పాలన

(మొదటిపేజీ తరువాయి)

విజయలక్ష్మి గజపతిరాజులతో కలసి ఆయన మాట్లాడారు. ఎన్‌టిఆర్ పేదల కోసం చేసినకృషిని వివరించారు. పేదలకోసం ఎన్నోసంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. కానీ నేడు రాష్ట్రంలో పిచ్చివాడు పాలిస్తున్నాడని విమర్శించారు. బాబాయ్‌ను చంపి, చెల్లిన పక్కనపెట్టిన దానికి సమధానం చెప్పడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా యువతతోను, కల్తీ మద్యంతో మహిళల జీవితాలతోను ఆటలాడుకున్నారని అన్నారు. ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. ఒక్క అవకాశం అని వచ్చి కోడి కత్తి, బాబాయ్ హత్య, ఇప్పుడు గులక రాయితో సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టుతో రైతుల భూములను లాక్కోవాలని చూస్తున్నారని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి బిక్షాగాడి నుంచి చిరువ్యాపారులు వరకు వడ్డీలకు అప్పులిచ్చి దోచుకుంటున్నారని విమర్శించారు.

చీపురుపల్లి సభలో బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రా ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమను మూసివేసే దిశగా తీసుకు రావడమే కాకుండా ఆ కంపెనీ యాజమాన్యాన్ని భయపెట్టి అక్కడున్న 45 ఎకరాల భూమిని బొత్స బంధువులు దోచుకున్నారని ఆరోపించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆర్ఇసియస్‌ను బోర్డులో విలీనం చేసి అందులో దొంగతనంగా ఉద్యోగాలు వేసిన ఘనత బొత్స సత్యన్నారాయణదని అన్నారు. కూటమి అధికారంలోనికి రాగానే ఆర్ఇసియస్‌ని తిరిగి బోర్డు నుంచి బయటకు తెస్తామని భరోసా కల్పించారు. మైనింగ్‌లు ద్వారా కోట్లాది రూపాయలను బొత్స కొల్ల గొట్టారని బాలకృష్ణ ఆరోపించారు. సూపర్ సిక్స్‌తోపాటు మెగా మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాల కోసం, ప్రజల బాగుగోసం టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సభల్లో పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు, జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, మాజీ ఎంఎల్‌ఎ గద్దే బాబూరావు, కె.త్రిమూర్తుల రాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

FORMAT -C-1.
Declaration about Criminal Cases.

As per the Judgment dated 25th September, 2018 of Honorable Supreme Court in W.P (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Others V/S Union of India & anr) Name and address of the Candidate

V.S.K. KRISHNA.RANGA RAO, RAO
S/O Late RVGK Ranga Rao, H-NO:13-207,
The Palace, BOBBILI, VIZIANAGARAM DISTRICT.

Name of political party: TELUGU DESAM PARTY

Name of Election: ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

***Name of Constituency: No-14,Bobbili**

I, VSK Krishna Ranaga Rao Ravu, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	Additional Judicial First-class Magistrate Bobbili	Crime No. 101/2024 of Bobbili Police Station DATED 21- 03-2024.	Charge sheet not yet filed	Section 188 IPC on 20-03-2024 conducted a rally as disobedience to order promulgated by a public servant and to promote a candidate's election without any organization which violates election code of conduct

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- R.V.S.K.K. RANGA RAO.
TDP MLA CONTESTING CANDIDATE, BOBBILI.
A.P. STATE LEGISLATIVE ASSEMBLY-2024.

సంక్షేమ పథకాలు ఆగవు : కళా

ప్రజాశక్తి - గుర్ల

ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ఆగవని మాజీ మంత్రి చీపురుపల్లి ఉమ్మడి అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మండలంలోని గూడెం, పాలవలస, పున్నపురెడ్డిపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలు కూడా వారికి పదవులు ఇచ్చి గౌరవం అందించి ఏకైక పార్టీ టిడిపి అన్నారు. ఈ ప్రాంత రైతులకు సాగు, తాగునీరు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తాము కూడా ఇక్కడే పుట్టామని ఇదే ప్రాంతంలో ఉన్నామని రాజకీయాలు తమకు కొత్త కాదని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు త్రిమూర్తులురాజు, కిరణ్‌రాజు సన్యాసినాయుడు మహేష్ రావు .కృష్ణ రామానాయుడు పిల్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రను దోచుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

దగ్గర ముఖ్యమంత్రి జగన్ సిద్ధం కటౌట్ చూసి దేనికి సిద్ధమని వ్యాఖ్యనించారు. ఎన్నికల కమిషన్‌కు ఇది కనిపించలేదన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మద్యం వ్యాపారం చేస్తూ రూ.40లు బాటిల్ రూ.200కు విక్రయించి ఐదేళ్లలో 40 వేలు కోట్లు జేబుల్లో వేసుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు పోలవరం 70 శాతం పూర్తి చేస్తే జగన్ ఆ ఊసే ఎత్తలేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రూ.450కోట్లు డబ్బులు దారిమళ్లిస్తే, అదే సంక్షేమ నిధికి తన వంతుగా రూ.కోటి సాయం అందించానని అన్నారు. తాము అధికారంలోకి రాగానే కార్మిక సంక్షేమ నిధి పునరుద్దరిస్తామని, డిజిటల్ హెల్త్‌కార్డులు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అందజేస్తామని చెప్పారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు పంచాయతీల వరకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఐటిడిఎ ద్వారా ట్రైకార్ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. పాలకొండ ఏజెన్సీలో జలపాతాలను పర్యాటకంగా అభివృద్ధిచేసి, ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. నాగావళిలో ఇసుక దోపిడీ అరికడతామన్నారు. పాలకొండను బంగారు కొండ చేస్తామని అన్నారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నిండా ముంచేశారని విమర్శించారు. సభలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశ్విస్విని, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, పరిశీలకులు గంగులయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి, డాక్టర్ దానేటి శ్రీధర్, కొరికాన రవి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి తదితరులు పాల్గొన్నారు.

పాటపాడిన పవన్ కల్యాణ్

ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కల్యాణ్ ఉత్తరాంధ్ర పాటలు పడుతూ అలరించారు. 'తాటిచెట్టు ఎక్కలేవు.. తాటికల్లు తెంపలేవు.. ఈత చెట్టు ఎక్కలేవు. ఈతకల్లు తెంపలేవు.. మళ్లీ నీకెందుకురా పెళ్లి' అంటూ పాట పాడుతూ అభిమానులను అలరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - గుర్ల

రోడ్డు ప్రమాదంలో బిజెపి మండల నాయకులు రామకృష్ణరాజు మృతి చెందారు. మండలంలోని నక్కలపేట సమీపాన నివాసముంటున్న అల్లూరి రామకృష్ణరాజు బుధవారం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు తనసొంత పనులు నిమిత్తం బైక్ పై విజయనగరం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో కలవచర్ల దొంగల కోనేరు మలుపు వద్ద కోటగండ్రేడు నుంచి గుర్ల వైపు వెళుతున్న టివిఎస్ ఎక్స్‌ఎల్‌ను తపించబోయి ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడిపోయారు. తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు 108 ద్వారా మిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరంలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు అజయ వర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కరరావు తెలిపారు.

గుండెపోటుతో అర్చకుడు మృతి

సీతంపేట : స్థానిక శ్రీలక్ష్మీ గణపతి ఆలయం ప్రధాన అర్చకులు వేమకోటి విశ్వేశ్వరరావు(66) మధ్యప్రదేశ్ అనుస్పూర్ జిల్లాలో నర్మదా పుష్కరాలకు వెళ్లి వస్తుండగా గుండెపోటుతో గురువారం వేకువజామున మృతి చెందారు.

18 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం పట్టణం తోటపాలెం బ్యాంకుకాలనీ సమీపంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 18కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండుకు పంపినట్లు వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడా ప్రాంతానికి చెందిన షేర్ గౌరవ్, రజొనియా నుంచి 18 కిలోల గంజాయితో రైల్వే స్టేషను వైపు వెళ్తుండగా వన్ టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు రైడ్ చేసి వారిని అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయికి సంబంధించి సమాచారం ఉంటే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ వెంకటరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM.
O.S. No. 235/2022

BETWEEN:
కెనరా బ్యాంకు, మెయిన్ బ్రాంచ్, విజయనగరం ,
Reptd.by బ్రాంచ్ మేనేజర్ .....ప్లయింటిఫ్
AND:
గంటసాల వరలక్ష్మి W/o లేటు శ్రీనివాస రావు ..డిఫెండెంట్
Notice to the Defendant:
గంటసాల వరలక్ష్మి W /o లేటు శ్రీనివాస రావు, D.No.22-2-11/1, చిక్కాలవీధి, విజయనగరం టౌన్ & జిల్లా.

Hg. Date:15-05-2024

పైన తెలిపిన కేసులో వాది మీపై దావా దాఖలు చేసి యున్నారు. సదరు కేసులో పైకోర్టు వారి నుండి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పైనెంబర్ కేసు తే 15-05-2024 దిన వాయిదా వున్నదని ఈ పత్రిక ముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **తే 15-05-2024 దిన ఉదయం గం. 10.30 నిమిషాల**కు మీరు కానీ లేదా మీ తరపున వకీలు గారి ద్వారా కానీ పైకోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీతరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీపరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

// BY THE ORDER OF THE HONOURABLE COURT //

ఇట్లు
S. మధుసూధనరావు,
ప్లయింటిప్ తరపున న్యాయవాది,
విజయనగరం.
Cell:9440163944, 9052446888.

దావా సమను
మహారాజశ్రీ బొబ్బిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, బొబ్బిలిలో
O.S.234/2022

Between :
AP GVB BANK, represented by its Branch Manager, Pinapenki Branch, Badangi Mandal, Vizianagaram District. .....Plaintiff
And:
Vasireddi Siva Shyam Kumar etc.,
.....Defendants
To:-
D.1 : Vasireddi Siva Shyam Kumar, S/o. late Varada Rama Rao, aged 47 years, Pinapenki village, Badangi mandal, Vizianagaram district.
D.2 : Vasireddi Satya Yugandhar, S/o. late Varada Rama Rao, aged 45 years, resident of Pinapenki village, Badangi mandal, Vizianagaram District.

పై నెంబరు దావాలో పైన పేర్కొన్న 1 మరియు 2వ ప్రతివాదులకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు అమలుకు సదరు దావాను **తేది.09.05.2024**న వాయిదా వేసియున్నారు. కావున సదరు **తేది.09.05.2024న ఉదయం 10.30ని.**లకు పైన తెలిపిన కోర్టు నందు స్వయముగాగాని, వకీలు ద్వారాగాని హాజరై, ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున సదరు వ్యాజ్యమును తీర్మానించబడును.

(శ్రీకోర్టువారి ఉత్తర్వు ప్రకారం)

బొబ్బిలి,
తేది: 02.05.2024

బొత్స రవి
అడ్వకేట్, బొబ్బిలి

Format C-1
Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate: MARADANA VENKATA NAIDU,S/o Ramaswamy, Door No.1-155, Nalla Veedhi, Uddavolu Village, Terlam Mandal, Vizianagaram District.

Name of Political Party : JAI BHEEM RAO BHARATH PARTY
Name of election : GENERAL ELECTION 2024 (ALPA)
Name of Constituency : 14-BOBBILI

I, MARADANA VENKATA NAIDU (Name of Candidate) a candidate for the above mentioned election. Declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

S.No.	Name of Court	Cases No. and Date	Status of Case(s)	Section of the Acts Concerned & brief description of office(s)
1.	**District Court, Srikakulam**	**310/2023 Dt.15-07-2023**	**Pending at Srikakulam District Court.**	**Sec. No.302/120, 153, 505**

In the case of election to Council of States or election to Legislative Council by MLA's mention the election concerned in place of name of constituency.

హక్కులను కాలరాస్తున్న బిజెపి

దాని మద్దతు, పొత్తు పార్టీలను తరిమికొట్టాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ

ప్రచారం చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

ప్రజాశక్తి - కురుపాం

ఆదివాసుల హక్కులను కాలరాస్తూ చట్టసభల్లో నల్ల చట్టాలు తీసుకు వచ్చిన బిజెపిని, దానికి మద్దతిచ్చిన పార్టీలను తరిమి కొట్టాలని సిపిఎం రాష్ట్రదర్శి వర్గ సభ్యులు కె. సుబ్బారావమ్మ పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి మండంగి రమణతో కలిసి గురువారం కురుపాం సంత లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావాడ కూడలిలో సంతకు వచ్చిన గిరిజన ప్రజలను ఉద్దేశించి, కొమరాడలో జరిగిన కార్యకర్తల సమాశంలోను మాట్లాడారు.ఆదివాసుల హక్కు అయిన జీవో నెంబర్ 3ను ప్రభుత్వం రద్దు చేసిందని, అడవుల్లో ఆదివాసులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులను అడవులనుంచి వెళ్లగొట్టి అదానీ అంబానీలకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. అంబేద్కర్ రచించిన టువంటి రాజ్యాంగాన్ని కూడా మార్చేస్తామంటూ ప్రమాద ఘంటికలు జారీ చేస్తున్న ఇటువంటి పార్టీకి బుద్ధి చెప్పాలంటే ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థులైన మండంగి రమణను, పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని కోరారు. అనంతరం బియ్యాల వలస, గుజ్జుపాడు, సంగెడ్డ, సింగుపురం గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి గంగునాయుడు , ఉలక వాసు, అంగధ, ఎం. అడ్డమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట : పోస్టువలస, కందిరివలస, గుంటమామిడివలస, చీపురు వలస, అమ్మ వలస, పి.కోనవలస, గరేలవలస, మాతుమూరు, కొండ తాడూరు, గురువు నాయుడుపేట, నందమెట్ట, పాంచాలి గ్రామాల్లో సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరారు, సూకూరు అప్పలస్వామి ఆధ్వర్యాన ప్రచారం చేపట్టారు. రైతు సంఘం నాయకులు బోను గౌడ్ నాయుడు మద్దతు తెలిపారు.

ప్రదర్శనలో డప్పు కళాకారులు

కాంగ్రెస్ గెలుపుతోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదికగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రత్యేక హోదాకు సహకరించాలని నెల్లిమర్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి సరగడ రమేష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కోరారు. గురువారం జరజాపు పేటలో సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావుతో కలసి రమేష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సార్వత్రిక ఎన్నికల్లో ఓటును హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా బిజెపి, వైసిపి, టిడిపి రాష్ట్ర ప్రజలను ప్రత్యేక హోదా విషయంలో మభ్య పెట్టి మోసం చేశాయని, రాష్ట్రానికి ఈ పార్టీల వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు సరికదా టిడిపి, వైసిపి, ప్రస్తుత జనసేన పార్టీలు మోడి సేవలో తేలుతున్నాయని చెప్పారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కనకల పద్మనాభం పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న రమేష్‌కుమార్

తెర్లాం: ప్రజా సంక్షేమాన్ని విడిచిపెట్టి, కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్న బిజెపిని దేశం నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి మరిపి విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని రంగపువలస, పెరుమాలి, గోపాలవలస గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కోసం బిజెపి పనిచేస్తోందని తెలిపారు. దేశంలో మతకల్లోలాలు సృష్టించి, ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసి, మళ్లీ గద్దెనెక్కాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బిజెపి ముక్త భారత్ అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాస రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పత్రి రాజు, పొందూరు రవీంద్ర, రాజా అప్పలనాయుడు, రాంబార్కి రామకృష్ణ, కిలారి చిన్న, రాయి రామారావు, భరత్ పాల్గొన్నారు.

జామి, శృంగవరపుకోట: ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకొని, బిజెపి ముప్పు నుంచి దేశాన్ని కాపాడాలని, రాజ్యాంగ పరిరక్షణకు మద్దతుగా నిలవాలని శృంగవరపుకోట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి పిలుపునిచ్చారు. గురువారం జామి నాలుగు రోడ్ల జంక్షన్‌లో, ఎస్.కోట పట్టణంలోని మెయిన్ రోడ్డు, కాపు వీధి, బ్రాహ్మణ వీధిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. వ్యాపార సముదాయాల్లో పర్యటించి, హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా జామి బస్టాండ్ వద్ద ఆయన డప్పు కొడుతూ ప్రచారం నిర్వహించి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జామి మండల అధ్యక్షులు బోని అప్పారావు, సీనియర్ నాయకులు మణిబాబు, నానాజీ, భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కోట: తనకు ఓటు వేయాలని కోరుతున్న గేదెల తిరుపతి

వేపాడలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వేపాడ

మండల కేంద్రమైన వేపాడలో టిడిపి మహిళా నాయకులు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. విశాఖ ఎంపి అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అందరికీ అందుబాటులో ఉండే వారిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గుమ్మడి భారతి, రాష్ట్ర ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మి, టిడిపి మహిళా సంఘాల మండల చైర్‌పర్సన్ గొంప తులసి, నాయకులు ఉషశ్రీ, జి.రాధిక నాయుడు, గేదెల అరుణ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి మహిళా నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
శుక్రవారం
3 మే 2024

నెల్లిమర్లలో హోరాహోరీ

- మూడోసారి విజయం సాధించేందుకు బడ్డుకొండ ప్రయత్నం
- ఒక్క అవకాశమంటూ మాధవి మంత్రం
- పోటాపోటీగా ప్రచారం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

బడ్డుకొండ అప్పలనాయుడు
వైసిపి

లోకం మాధవి
జనసేన

సరగడ రమేష్‌కుమార్
కాంగ్రెస్

నెల్లిమర్ల నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీలు వైసిపి, జనసేన, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి బడ్డుకొండ అప్పల నాయుడు ఇదే నియోజక వర్గం నుంచి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచారు. ఈ సారి కూడా తాను విజయం సాధిస్తానన్న ధీమాతో ఉన్నారు. పొత్తుల్లో భాగంగా ఈ సారి ఈ టిక్కెట్టును జనసేనకు కేటాయించారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ఆమె తెలుగు దేశం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి సరగడ రమేష్ కుమార్ కూడా బరిలో ఉండి ప్రచారం చేస్తున్నారు.

2019లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన బడ్డుకొండకు ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఎందుకంటే గత ఎన్నికల్లో భోగాపురం వైసిపి పటిష్టంగా ఉండి ఆ పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కష్ట పడి పని చేశారు. ప్రస్తుతం అక్కడ స్థానిక వైసిపి నాయకులను అధిష్టానం పట్టించుకోక పోవడంతో చాలా మంది నాయకులు జనసేనలో చేరిపోయారు. కాగా అక్కడే మరో వైసిపి నాయకుని వ్యవహార శైలి నచ్చక ఆ పార్టీలో ఉన్న వారే అతనిపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఇది కూడా బడ్డుకొండకు కాస్త తలనొప్పిగానే మారింది. పూస పాటిరేగ, డెంకాడ మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. భారీ స్థాయిలో నాయకులు జనసేనలో చేరారు. నియోజక వర్గ కేంద్రమైన నెల్లిమర్ల గత ఎన్నికల్లో వైసిపికి భారీ మెజార్టీ ఇచ్చింది. కానీ ప్రస్తుతం నాటి పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే నియోజక వర్గానికి ప్రధాన కేంద్రమైన నెల్లిమర్ల, జరజాపుపేటలో వైసిపిని వీడి నగర పంచాయతీ చైర్‌పర్సన్, కౌన్సిలర్, మరికొంత మంది జనసేనలో చేరారు. దీంతో సుమారు పదివేల ఓట్లు ఉండే ఈ రెండు గ్రామాల్లో వైసిపికి పట్టు తగ్గిందన్న వాదన వినిపిస్తుంది. నెల్లిమర్ల ఎంపిపి అంబళ్ల సుధారాణి కూడా గతంలో పార్టీ నాయకుల వ్యవహారం నచ్చక రాజీనామా వరకూ వెళ్లారు. వైసిపి నెల్లిమర్ల మండల అధ్యక్షుడు కూడా గుర్తింపు లేదని కొన్నాళ్ళు స్తబ్దుగా ఉండటంతో ఆయన్ను తిరిగి బుజ్జగించి ప్రచారంలో తిప్పుకుంటున్నట్లు సమాచారం. వీరితో బాటు మరికొంత మంది ఇప్పటికీ అసంతృప్తితో రగిలిపోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ విజయం అంత సులువు కాదని వైసిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా జనసేన అభ్యర్థి లోకం నాగ మాధవి టిడిపితో కలసి ప్రచారాన్ని ప్రారంభించినా కొన్ని చోట్ల నాయకులు ఆమె వెంట తిరిగేందుకు అంతగా మొగ్గు చూపడం లేదన్న వాదన వినిపిస్తోంది. టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజుకు టికెట్ ఇవ్వకుండా ఆమెకు కేటాయించడంపై ఇంకా పార్టీలో కొంత మంది జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిస్తోంది. కానీ రెండు పార్టీల అధినేతలు ఇటీవల డెంకాడ, విజయనగరం వచ్చిన సందర్భాల్లో నాయకులతో మాట్లాడి మాధవిని ఎలాగైనా గెలిపించుకుని తీసుకు రావాలని ఆదేశించడంతో కర్రోతు బంగార్రాజు దగ్గరుండి ప్రతి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆమె గెలుపు కోసం పనిచేస్తున్నట్లు కార్యకర్తలే చెబుతున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు మనస్ఫూర్తిగా పనిచేస్తేనే తప్ప ఇక్కడ లోకం మాధవి విజయం అంత సులువు కాదని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో 90 శాతం పైగా బిసిలు ఉన్నారు. ఇందులో అధిక శాతం కాపు సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బడ్డుకొండ తనకే వారంతా ఓటు వేస్తారని భావించి విజయంపై ధీమా వ్యక్తం చేస్తుండగా, కుల, మతాలతో సంబంధం లేకుండా పవన్, చంద్రబాబుపై ఉన్న అభిమానంతో తనకే ఓటు వేస్తారన్న దీమాతో లోకం మాధవి ఉన్నారు. ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రానికి రాజధాని తీసుకొస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరగడ రమేష్‌కుమార్ ప్రచారం చేస్తున్నారు. అయితే ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారో మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



రాక్షస పాలనకు చివరి గడియలు

టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాష్ట్రంలోని రాక్షస పాలనకు చివరి గడియలు దగ్గరపడ్డాయని విజయనగరం టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. గురువారం 16వ డివిజన్‌లో గల అంబటి సత్రం, అశోక్ నగర్, రింగ్ రోడ్డు జంక్షన్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు అవనాపు భార్గవి పాల్గొన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలనకు అంతిమరోజులు దగ్గరపడ్డాయని, రాబోయేది ప్రజా ప్రభుత్వమేనని అన్నారు, అయిదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధిలో 30ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు, పరిపాలన చేతకాని అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారన్నారు, ముఖ్యంగా పరిశ్రమలు, ఐటి కంపెనీలు తీసుకువచ్చి మన యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని కృషి చేశారన్నారు. కానీ అదే సమయంలో అధికారంలో వచ్చిన జగన్ ప్రభుత్వం వచ్చిన కంపెనీలను వెనక్కి తరిమేశారని తెలిపారు. మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మహిళల నుంచి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అదితి గజపతిరాజు

టిడిపిలో భారీగా చేరికలు

పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో 3వ డివిజన్ వైసిపి నాయకులు, కార్పొరేటర్ వజ్రపు సత్యగౌరి, వజ్రపు శ్రీనివాసరావు, జి. రమణ, బర్నాల సంతోష్, దువ్వు శ్రీనుతో పాటు 500 కుటుంబాలు టిడిపిలో చేరాయి. 37వ డివిజన్ కు చెందిన మాజీ కౌన్సిలర్ మజ్జి బాబు, పడగల రమణ, మజ్జి రమేష్, మజ్జి శ్రీనివాసరావు తో పాటు 400 కుటుంబాలు చేరాయి. బడుకొండ పేట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, వార్డు మెంబర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

గెలుపులో ఆమె కీలకం

- ఉపాధి చెరువులే ప్రచార ప్లాట్‌ఫారాలు
- మహిళల చుట్టూ తిరుగుతున్న అభ్యర్థులు



ప్రజాశక్తి - పూసపాటిరేగ

నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపులో మహిళలు కీలకంగా మారారు. నియోజకవర్గంలో 2,13,551 మంది ఓటర్లుండగా అందులో మహిళలే అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో మహిళలు 1,07,935 ఉండగా, పురుషులు 1,05,613 మంది ఉన్నారు. ఓటర్ల జాబితాలో మహిళా ఓట్లే ఎక్కువగా ఉండడంతో ప్రధాన పార్టీలు మహిళలను ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం మహిళలకే ప్రభుత్వ పథకాలు నేరుగా అందించడం వల్ల మహిళా ఓటర్లు తమకు అనుకూలంగా ఉంటారని వైసిపి ఆశలు పెట్టుకుంది. అయితే ఎన్‌డిఎ కూటమి నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా లోకం మాదవి పోటీలో ఉన్నారు. ఆమె మహిళగా పోటీలో ఉండడంతో పాటు ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

నెల్లిమర్ల నియోజకవర్గంలో ప్రధాన పార్టీల తరపున మొదటిసారి మహిళా అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. దీంతో పాటు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేస్తూ మహిళలను ఆకట్టుకునే ప్రయత్నం జోరుగా చేస్తున్నారు. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు వైసిప అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, జనసేన అభ్యర్థి లోకం మాధవి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలు ఎక్కువగా ఎక్కడ ఉంటే అక్కడ ప్రచారం చేయడం ప్రారంభించారు. అందుకు ఉపాధి హామీ చెరువులను ప్రచార ప్లాట్‌ఫాంగా మార్చుకున్నారు. చెరువుల వెంబడి అభ్యర్థులు తిరుగుతున్నారు. అయితే మహిళలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

అక్కడ పురుషులే అధికం

ప్రజాశక్తి- రేగిడి

రాజాం నియోజకవర్గంలో రేగిడి, సంతకవిటి, వంగర, రాజాం మండలాలు ఉన్నాయి. మహిళల ఓట్ల కంటే పురుషుల ఓట్లు ఎక్కువగా ఉన్నట్లు ఓటర్ జాబితా స్పష్టం చేసింది. ఈ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూతులు ఉన్నాయి. 2,27,503 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,14,494 ఉండగా, మహిళా ఓటర్లు 1,12,990 ఉన్నారు. మరో 19 మంది ఇతరులు ఉన్నారు. ఈ లెక్కన 1504 పురుషుల ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. 12 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయగా, నామినేషన్ల ఉపసంహరణలో టిడిపి, వైయస్సార్ తరపున రెండు డమ్మీ నామినేషన్లు తీసేశారు. ప్రస్తుతం పదిమంది పోటీలో ఉన్నారు. ఈ పోటీలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంబాల రాజ వర్ధన్‌తో పాటు మరో ఏడుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఉన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ మధ్య పోటీ నెలకొంది. నువ్వా, నేనా అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నాయకులు తాము గెలుస్తామంటే తాము గెలుస్తామని దీమా వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఓటర్లు తటస్థంగా ఉండడంతో అంచనాలు కట్టలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ రెండు పార్టీలు వారు గ్రామ గ్రామాన ప్రచారాలు నిర్వహిస్తూ, పార్టీల చేరికలు కూడా చేపడుతున్నారు. ఈ పార్టీ చేరుకలలో అదే వ్యక్తులు ఇరు పార్టీ వాళ్లకు మద్దతు తెలుపుతున్నారు. అందుకే అంచనాలు కట్టడం కష్టంగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామమాత్రంగానే పోటీలో ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఎక్కడంటే?

ప్రజాశక్తి-విజయనగరం కోట

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వేదిక(ఫెసిలిటేషన్ సెంటర్)లను నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజయనగరం జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉండి, ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉద్యోగులు, ఇది వరకే ఫారం-12 సమర్పించిన వారు.. తమ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే ఏర్పాటుచేసిన కేంద్రాల్లో ఓటు వేయాలి. ఈ నెల 5 నుంచి ఏడో తేది వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన కేంద్రాల వివరాలు...

నియోజకవర్గం	ఫెసిలిటేషను సెంటర్
1.రాజాం	ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, రాజాం
2. బొబ్బిలి	శ్రీవేణుగోపాల మున్సిపల్ ఉన్నత పాఠశాల, గొల్లపల్లి, బొబ్బిలి
3.చీపురుపల్లి	శ్రీరాం జూనియర్ కాలేజ్, శ్రీరాంనగర్, గరివిడి
4.గజపతినగరం	ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పురిటిపెంట, గజపతినగరం
5.నెల్లిమర్ల	సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మిమ్స్ ఆసుపత్రి పక్కన, నెల్లిమర్ల
6.విజయనగరం	జెఎన్‌టియు జివి ఇంజినీరింగ్ కళాశాల, విజయనగరం
7.శృంగవరపుకోట	ప్రభుత్వ బాలుర ఉన్నత పాటశాల, శృంగవరపుకోట

కాలగర్భంలోకి..!

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఉమ్మడి విజయనగరం జిల్లాలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నియోజకవర్గాలు పెరగకపోగా కుచించుకుపోయాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 1952లో 15 నియోజకవర్గాలు ఉండేవి. వాటిని కాస్తా 12 నియోజకవర్గాలకు కుదించారు. మళ్లీ 2009లో తొమ్మిది నియోజకవర్గాలకు కుదించారు. జిల్లాలో విభజన అనంతరం ప్రస్తుతం విజయనగరం జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. గతంలో విజయనగరం, బొబ్బిలి, గజపతినగరం, తెర్లాం, సాలూరు, పార్వతీపురం, సతివాడ, నాగూరు, శృంగవరపుకోట, ఉత్తరావల్లి, చీపురుపల్లి, నెల్లిమర్ల, జామి, బలిజిపేట, పెదమానాపురం, రామతీర్థం, రేవిడి, అలమండ, భోగాపురం నియోజకవర్గాలుగా ఉండేవి. ఉమ్మడి జిల్లాలో విజయనగరం, బొబ్బిలి, గజపతినగరం, పార్వతీపురం, శృంగవరపుకోట, నెల్లిమర్ల, సాలూరు, కురుపాం, చీపురుపల్లి నియోజకవర్గాలు ప్రస్తుతం ఉన్నాయి. తెర్లాం, సతివాడ, నాగూరు, ఉత్తరావల్లి, జామి, బలిజిపేట, పెదమానాపురం, రామతీర్థం, రేవిడి, అలమండ, భోగాపురం నియోజకవర్గాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్యను మాత్రం పెంచారు.

1978లో శృంగవరపుకోట ఎస్‌టికి రిజర్వు

జనాభా ప్రాతిపదికన 1978లో శృంగవరపుకోట నియోజకవర్గం ఎస్‌టికి రిజర్వు చేశారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో ఎస్‌టి నుంచి జనరల్‌కు మారింది. అదే ఏడాది పార్వతీపురం జనరల్ నుంచి ఎస్‌సికి రిజర్వు అయింది. పార్వతీపురం పార్లమెంటరీ నియోజకవర్గం పునర్విభజనలో అరకు పార్లమెంటరీ నియోజకవర్గంలో చేరింది.

పింఛనర్లతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శంకరరావు

ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ పక్కనున్న కస్టమర్ సర్వీసు పాయింట్ వద్ద పింఛను డబ్బుల కోసం నిరీక్షిస్తున్న పింఛనుదారులతో గురువారం ఆయన మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ పింఛన్లు ఇవ్వకుండా బ్యాంకు ఖాతాలో జమ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి పింఛన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేయకుండా వృద్ధులను ఇబ్బందులు పెట్టడం అన్యాయమన్నారు. ఎండలు అధికంగా ఉండడంతో పింఛన్ల కోసం బ్యాంకులకు వస్తున్న వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాలువలో పూడికలు తొలగించండి

ప్రజాశక్తి-బొబ్బిలి

కాలువలో పేరుకుపోయిన పూడికలను తొలగించి శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి సిబ్బందికి సూచించారు. పట్టణంలోని పూల్‌బాగ్, కుమ్మరివీధి, జంగాలవీధి ప్రాంతాల్లో గురువారం పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. మురుగునీటి కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువలో ఎప్పటికప్పుడు పూడికలు తొలగించి శుభ్రం చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలువలు, రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలన్నారు. ఆమెతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివ, సిబ్బంది ఉన్నారు.

నేడు నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలోని సిరికి కన్వెన్షన్‌లో శుక్రవారం వైసిపి నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశానికి వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, ఐప్యాక్ టీం హాజరుకానున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు, స్టేట్ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టిడిపి మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు

ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

ప్రజాశక్తి- మెంటాడ

అమలు సాధ్యం కాని హామీలతో రూపొందించిన టిడిపి, జనసేన మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని ఉపముఖ్యమంత్రి పి.రాజన్నదొర తెలిపారు. గురువారం మండలంలోని కొండలింగాలవలస, చింతాడవలస, జక్కువ, బడేవలస, పెదచామలాపల్లి, పెదమేడపల్లి, కుంటినవలస గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో సుభిక్ష పాలన కొనసాగిందన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, సాలూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షులు సిరిపురం నాగమణి, వైసిపి మండల అధ్యక్షులు రాయిపిల్లి రామారావు, లెంక రత్నాకర్ నాయుడు, సర్పంచులు రేగిడి రాంబాబు, మహంతి రామునాయుడు, గేదెల సతీష్ పాల్గొన్నారు

గ్రామాల్లో బొత్స సందీప్ ప్రచారం

మెరకముడిదాం: మండలంలోని కుంచుగుమడాం, గొట్టిపల్లి, గాదేల మర్రివలస గ్రామాలలోని ఉపాధి వేతనదారుల వద్ద మంత్రి బొత్స తనయుడు సందీప్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీ కష్టాలను, బాధలను అర్థం చేసుకొని స్థానికంగా ఉన్న వ్యక్తి మీ సత్తిబాబు అని అతన్ని మరోసారి దీవించాలని కోరారు. ఐదేళ్లకొకసారి మోసపూరిత హామీలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే చంద్రబాబును నమ్మితే మన బ్రతుకులు, మన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. బొత్స సత్యనారాయణను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెరకము డిడాం యువత, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్‌వి రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల వెంకటరావు, బూర్లె నరేష్, సీతారామరాజు, గొట్టిపల్లి సర్పంచ్ సుంకరి రమేష్, బాలి మహేష్ పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న సందీప్

మెంటాడ: ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం

సంక్షేమ పాలనకు ఓటు వేయండి

ప్రజల సంక్షేమమే అభివృద్ధిగా భావిస్తున్న వైసిపికి మరోసారి పట్టం కట్టాలని కోరుతూ మండలంలోని బైరిపురంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పప్పల విజయ కుమారి, పప్పల క్రిష్ణ మూర్తి గురువారం ప్రచారం చేశారు. మన గ్రామ అభివృద్ధికి సహకరించిన బొత్స సత్యనారాయణను, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కందుల పార్వతి, కందుల మల్లికార్జునరావు, సింగారపు రామకృష్ణ, గ్రామ యూత్ లీడర్ పప్పల సుధీర్ నాయుడు, పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్‌తో ప్రజలకు న్యాయం : బేబినాయన

రామభద్రపురం: మాట్లాడుతున్న బేబినాయన

ప్రజాశక్తి-రామభద్రపురం

సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు న్యాయం జరుగుతుందని టిడిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన అన్నారు. మండలంలో ఇట్లమామిడిపల్లి, సోంపురం, చింతలవలస, మర్రివలస గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా రాష్ట్రాన్ని లూటీ చేశారన్నారు. ఇట్లమామిడిపల్లి గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు ఈ సందర్భంగా టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, టిడిపి నాయకులు చింతల రామకృష్ణ, మడక తిరుపతిరావు, కరణం విజయభాస్కర్, కనిమెరక శంకరరావు, భవిరెడ్డి చంద్ర, ముల్లు రాంబాబు, గంట సాయికుమార్, గొర్లె రామారావు, దేవర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో టిడిపి ప్రచారం

గజపతినగరం: మండలంలోని పాతబగ్గాం, సాలిపేట, కొణిశ గ్రామాల్లో టిడిపి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీరంరెడ్డి కుమార్, మాజీ సర్పంచ్ పెద్దింటి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి మడక కన్నం నాయుడు ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైసిపిని వీడి, టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా కొండపల్లి మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్, మాజీ ఎంపిపి శ్రీదేవి, నాయకులు గోపాలరాజు, కుమార్, జనసేన నాయకులు మర్రాపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

దెంకాడ: మండలంలోని చొల్లంగిపేట పంచాయతీ గుప్పుపేట గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్ రావు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, నాయకులు కలిదిండి పాణిరాజు, జగదీష్ రాజు, కలిదిండి రంగరాజు, బగ్గ రామారావు, మహంతి శ్రీను, తొత్తడి సూరిబాబు, యడ్ల సూరిబాబు, రమేష్ రాజు, పెనుమత్స వర్మరాజు, జనసేన నాయకులు రమేష్, వేమారెడ్డి, పైల శ్రీను, బిజెపి అధ్యక్షులు కొరాడ రామకృష్ణ, బొంతు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం: పార్టీలో కలిసిన వారితో అభ్యర్థి శ్రీనివాస్

ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

ప్రజాశక్తి - భోగాపురం/నెల్లిమర్ల

కూటమి అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి అన్నారు. భోగాపురం మండలంలోని తూడెం, సవరవల్లి, మరడపాలెం, కొత్త చెరుకుపల్లి, పాత చెరుకుపల్లి, గుడివాడ పంచాయతీలలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలున్నా ఎమ్మెల్యే పట్టించు కోలేదన్నారు. విమానాశ్రయ నిర్మాణంలో పరిహారం ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసారన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, మండల అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం నాశనమవు తుందన్నారు. మట్టా అయ్యప్ప రెడ్డి, చెల్లుబోయిన నర్సింగరావు, దాసరి అప్పలస్వామి, కర్రోతు శ్రీనివారావు, కోరాడ తాతారావు, కర్రోతు రాజు, బైరెడ్డి తోగులురెడ్డి, రీసు రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కర్రోతు, లోకం మాధవి

జనసేనలో పలువురు చేరిక

ముంజేరు, రాజాపులోవ, పతివాడ గ్రామాల నుంచి పలువురు లోకం ప్రసాద్, మట్టా అయ్యప్ప రెడ్డి, సి హెచ్ నర్సింగరావు, జలపారి అప్పుడుదొర, బాలి అప్పలరాజు ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. నెల్లిమర్ల మండలం రామతీర్థం, తంగుడుబిల్లిలో లోకం నాగ మాధవి, ఎమ్‌పి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడులను గెలిపించాలని కోరుతూ రాష్ట్ర టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. టిడిపి పార్లమెంట్ అధికారి ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికారి ప్రతినిధి పోతల రాజప్పన్న, రామతీర్థం మాజీ సర్పంచ్ తాడ్డి సత్యనారాయణ, నల్లం శ్రీను, జనసేన నాయకుడు గోవిందా, తంగుడిబిల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి చందక చిన్నంనాయుడు, కొత్తపేట మాజీ సర్పంచ్ గురాన అసిరినాయుడు, లోవగట్ల పైడిరాజు, వెల్లంకి హరి, పార్టీ నాయకులు రెడ్డి సత్యం తదితరులు నాయకులు పాల్గొన్నారు.

సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేస్తాం

కేంద్ర రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆనాలోచిత విధానాల వలన దేశంలో సాగునీటి రంగం అంతగా అభివృద్ధి చెందలేదని, నదుల అనుసంధానం వంటి విధానాలతో బిజెపి సాగునీటిరంగాన్ని అభివృద్ధి చేసేందుకు పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేసిందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పార్వతీపురం మండలం వెంకంపేటలో పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. నీటివనరులను సంసరక్షించు కోవాల్సిన సమయం ఆసన్నమైందని, కనుక వర్షం నీటిని భూమిలో ఇంకించేందుకు, సముద్రాలలో వృథాగా కలిసిపోతున్న వందల క్యూసెక్కుల నీటిని నదుల అనుసంధానం ద్వారా ఒడిసిపట్టడం వంటి కార్యక్రమాలను రాబోయే ఐదేళ్లకాలంలో నిర్వర్తిస్తామని అన్నారు. వ్యవసాయ రంగంలో చెరకు, మొక్కజొన్న, పత్తి, వంటి పంటలకు మద్దతు ధర కల్పించామని, రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడైనా అమ్ముకునేందుకు అవకాశాలు కల్పించామని అన్నారు. విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయరహదారి వల్ల విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జీవనాడియైన పోలవరం ప్రోజెక్టును రాజకీయ కారణాల వలన ఆలస్యం చేసేసారని, పోలవరం ప్రోజెక్టు అందుబాటులోకి తీసుకురావడంతో ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఇతర రాష్ట్రాలకు ఎనలేని లబ్ది చేకూరుతుందని అన్నారు. వ్యయంతో కూడిన ఇటువంటి పనులన్నీ చేయడానికి కేంద్రంలో బలమైన, స్థిరమైన అవసరమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, పార్వతీపురం టిడిపి అభ్యర్థి విజయచంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో సాలూరు టిడిపి నాయకులు ఆర్‌పి భంజ్‌దేవ్, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, బిజెపి నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు, సొండి సంజీవి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ

మత్స్యకారుల జీవనభృతికి అర్హుల గుర్తింపు

- కుటుంబానికి రూ.10వేలు
- మత్స్యకార గ్రామాల్లో పర్యటించిన సిబ్బంది

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు జీవన భృతి చెల్లించే విషయమై అర్హులను గుర్తించేందుకు జిల్లా మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది బుధవారం సర్వే చేపట్టారు. జిల్లా మత్స్యశాఖ ఉప సంచాలకులు ఎన్.నిర్మలకుమారి ఆధ్వర్యాన సిబ్బంది మత్స్యకార గ్రామాల్లోకివెళ్లి వివరాలు సేకరించారు. సముద్ర జలాలలో యాంత్రిక పడవలు, మెకనైజ్డు మోటారు బోట్లు ద్వారా చేపట్టే అన్ని రకాల చేపల వేటను ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు ప్రభుత్వం నిషేధించిన విషయం విధితమే. సముద్ర జలాల్లో వివిధ చేప, రొయ్యల జాతులు సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలును సంరక్షించడం, వాటి సంతతి పెరుగుదలను పోత్సహించడం తద్వారా సముద్ర మత్స్య సంపద సుస్థిరతను సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. వేట నిషేధిత 61రోజుల సమయానికి జీవన భృతి చెల్లించేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఈనేపథ్యంలో జిల్లాలోని పూసపాటిరేగ, భోగాపురం తీరంలోని 19 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పరిధిలోని అర్హులను గుర్తించారు. వేట నిషేధిత సమయానికి గాను రూ.10వేలు చొప్పున లబ్దిదారుని బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే లబ్దిదారుల సంఖ్య మిగిలిన వివరాలను వెల్లడిస్తామని నిర్మలకుమారి తెలిపారు. ఈనేపథ్యంలో 2023 సెప్టెంబర్ 14వ తేదీ నాటికి రిజిస్టర్ అయిన లైసెన్స్ కలిగి యున్న మోటార్ బోటులో పని చేస్తున్న సిబ్బంది ఆరుగురిని (యజమాని సహా), మోటారు లేని సాంప్రదాయ తెప్పలు యజమానితో ముగ్గుర్ని లబ్దిదారులుగా గుర్తించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మత్స్యకార భరోసా కోసం దరఖాస్తు చేసుకొనే మత్స్యకారులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకం పొంది ఉండకూడదనే నిబంధన కూడా ఉంది. 2024 మార్చి 31నాటికి లబ్దిదారుని వయసు 18ఏళ్లపైబడి 60ఏళ్ల లోపు ఉండాలి. మత్స్యకార పింఛను, లేదా ఇతర సామాజిక పింఛను పొందినవారు అనర్హులే. లబ్దిదారు కుటుంబ సంవత్సర ఆదాయం గామీణ ప్రాంతాల్లో అయితే రూ 1,20,000, పట్టణ ప్రాంతాల్లో రూ.1,44,000కు మించి ఉండరాదు. లబ్దిదారునికి పల్లం భూమి 3 ఎకరాలు, మెట్టు భూమి 10 ఎకరాలకు మించి ఉండరాదు. లబ్దిదారుని పేరు మీద గాని లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద నాలుగు చక్రాల వాహనం రిజిస్టరై ఉండరాదు. గృహ వసరాలకు వాడుతున్న విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లు దాటరాదు. పట్టణ ప్రాంతాలలో 1,000 చదరపు అడుగులు మించిన ఖాళీ స్థలం ఉండరాదు. లబ్దిదారుని కుటుంబంలో ఏ ఒక్కరూ ప్రభుత్వ లేక ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగస్థులై ఉండరాదు. ఉద్యోగ విరమణ అనంతరం పింఛను పొందినవారూ అనర్హులే. ఆదాయపు పన్ను చెల్లించేవారు కూడా అనర్హులు.

చెముడులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని చెముడు పంచాయతీలో వైసిపి ఎన్నికల ప్రచారం హోరెత్తించింది. ఇటీవలే స్థానిక ఎంపిటిసి సభ్యులు గోపాలకృష్ణ టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో ఇక్కడ ప్రచారం ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సర్పంచ్ బొంగు భీమలింగేశ్వరరావు ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యులు మాడి శ్రీనివాసరావు, వైసిపి మండల నాయకులు ఎం.రంగు నాయుడు ఇంటింటికి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మంచిని చూసి ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మస్తర్లను పంచాయతీ కార్యదర్శి పరిశీలన

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని రావుపల్లిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి బలగ వెంకట సాయికృష్ణ పరిశీలించారు. ఈమేరకు పంచాయతీ పరిధిలోని సాగునీటి చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించి, అనంతరం వేతనదారులకు సంబంధించిన మస్తర్లను పరిశీలించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఉపాధిహామీ అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేపడితే వేతనం గిట్టుబాటవుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు మర్రాపు శంకరరావు తదితరులు ఉన్నారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

పాలకొండ నియోజకవర్గంలో పోలింగ్ విధులు నిర్వహించేందుకు వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు గురువారం ఐటిడిఎ మీటింగ్ హాల్, బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ విధులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వీరికి మాస్టర్ ట్రైనీలు ఇవిఎం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేయు విధానం, నివేదికలు సమర్పించే వివిధ ఫారాల గురించి శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు అడిగినా వివిధ సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు. ఈ శిక్షణలో సెక్టార్, రూట్ అధికారులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొండలో స్ట్రాంగ్ రూంకు సీల్ వేయిస్తున్న ఆర్ఓ బన్సల్

వ్యయ రిజిస్టర్ల పరిశీలన

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన వ్యయ రిజిస్టర్లను గురువారం అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ పరిశీలించారు. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వ్యయ పరిశీలన బృందాలతో రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. వ్యయ రిజిస్టర్లలో అభ్యర్థి ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. మళ్లీ మే 6, 11 తేదీల్లో వ్యయ రిజిస్టర్ల పరిశీలన ఉంటుందని, ఆ రోజుల్లో తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలు పాల్గొన్నాయి.

రేండమైజేషన్ ప్రక్రియ పూర్తి : ఆర్ఒ

పాలకొండ : రెండో విడత రేండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూం వద్ద రేండమైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా త్వరలో కమీషనింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీకు సంబంధించిన ఇవిఎంలను రేండమైజేషన్ చేసి స్ట్రాంగ్ రూంలో భద్రపర్చి సీల్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు వరహాలు, ఉమామహేశ్వరరావు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : పట్టణంలో ఇవిఎం పార్లమెంటుకు సంబంధించిన రెండో రేండమైజేషన్ గురువారం పూర్తి చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లు ఆధ్వర్యంలో ఇవిఎం రెండో విడత రాండమైజేషన్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిటర్నింగ్ అధికారి సి విష్ణు చరణ్ అధ్యక్షతన చేశారు. అనంతరం పిఒ, ఎపిఒల శిక్షణా తరగతులను తనిఖీ చేశారు.

టిడిపి కూటమి ఎస్‌సిలకు చేసింది శూన్యం

మాలమహానాడు జాతీయ అధ్యక్షులు యోనారాజు

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో గానీ, జాతీయ స్థాయిలో గానీ టిడిపి, బిజెపి ప్రభుత్వాలు ఎస్సిలకు ఇంతవరకు చేసిన మేలు ఏమీ లేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనారాజు చెప్పారు. పట్టణంలోని ఒక గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు నగదు బదిలీ ద్వారా జరిగిన ఆర్థిక లబ్ధికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఉత్తరాంధ్ర మాలమహానాడు అధ్యక్షులు మామిడి శ్రీధర్, మన్యం జిల్లా నాయకులు సింగారపు ఈశ్వరరావుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ విజృంభించిన రెండేళ్లలోనూ నవరత్నాల నే సంక్షేమ పథకాల ద్వారా వైసిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసిందని చెప్పారు. ఎలాంటి లంచాలు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి రూ.2.7లక్షల కోట్లు జమ చేయడం గొప్ప విషయమన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలకు చేతులు తడిపితే గానీ సంక్షేమ పథకాలు అందని పరిస్థితి వుండేదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న మాలలంతా వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు మామిడి శ్రీధర్ మాట్లాడుతూ మాలల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన విద్యుత్‌శాఖ అధికారులు

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి- పాచిపెంట

మండల కేంద్రంలో గల విద్యుత్ ఉపకేంద్రం వద్ద 5ఎంవిఎ సామర్థ్యం గల రూ.1.20కోట్లు విలువ గల అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను డిఇ ఫణికిరణ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లోవోల్టేజ్ ఉండదని, వ్యవసాయ పంపు సెట్లకు, రైతులకు నీటి సరఫరాకు అంతరాయం వంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. గతంలో ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇబ్బందులు ఉండేవని, ఆ ఇబ్బందులు తొలగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి వి రంగారావు, ఈఈ పెద్దింటి త్రినాధరావు, జెఇ సింహాచలం, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మానుష్యంగా ఉన్న బస్టాండ్ ప్రాంతం

ఎండ @ 45 డిగ్రీలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మే నెల ప్రారంభంలో మండుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రోజువారి ఉష్ణోగ్రతలు అత్యధిక స్థాయిలో నమోదవుతున్నాయి. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలో 45 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. బాబోయ్ ఎండ అంటూ ఇంటి వద్దకే పరిమితమవుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. మండుతున్న ఎండలతో బావులు, చెరువులు అడుగంటుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - సాలూరు

ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. టౌన్, రూరల్ సిఐలు వివెహెచ్.వాసునాయుడు, బాలకృష్ణ ఆధ్వర్యాన పోలీసులు మెయిన్ రోడ్, వెంకటేశ్వరా డీలక్స్, డబ్బివీధి, పెదకోమటి పేట మీదుగా నిర్వహించారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని టౌన్ సిఐ వాసు నాయుడు సూచించారు.

ఓటింగ్‌శాతం పెంచేందుకు చర్యలు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ, ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. గురువారం ఆయన పార్వతీ పురంలో మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఆయుధం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే పాలకులను ఎన్నుకునేందుకు ప్రజలకు కల్పించిన వజ్రాయుధమన్నారు. అటువంటి ఓటు హక్కును ఈ నెల 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో కొత్తగా ఓటరుగా నమోదైన యువత నుంచి వృద్ధుల వరకు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని కోరారు.

హిజ్రా గీత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కురుపాం

కురుపాం నియోజక వర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అడ్డాకుల గీతారాణి గురువారం కురుపాం సంతలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకు వచ్చిన ప్రతి ఒక్కరికీ తన గుర్తు హాకీ బాలుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల హిజ్రాలు పాల్గొన్నారు.

భూసారం పెరుగుదలకే నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి - పాచిపెంట

భూసారం పెరగాలంటే తప్పనిసరిగా నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలను కలియ దున్నాలని, ఎకరాకు 12 నుండి 15 కిలోల నవధాన్యం పచ్చిరొట్ట విత్తనాలు తొలకరి వర్షాలు పడిన వెంటనే చల్లుకుని 40 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నుకుంటే తర్వాత వేసే పంట ఆరోగ్యంగా పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని పెద్దవలసలో రైతులు కలికోట కృష్ణ, దండి శ్యామలరావు, కలికోట ఆనందరావు వేసిన నవధాన్య క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలను కలియ దున్నడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని మండలంలో ఏకపంట విధానాన్ని అవలంబిస్తున్నారని, దీనివల్ల భూసారం గణనీయంగా తగ్గి దిగుబడులు క్రమంగా తగ్గిపోతాయని తెలిపారు కార్యక్రమంలో సిఆర్పి కర్రీ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

నేడు, రేపు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మన్యం జిల్లా పర్యటన

పలు మండలాల్లో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురు, శుక్రవారాల్లో పార్వతీపురం మన్యం జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీతానగరం, బలిజిపేట, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల్లో పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రెడ్డివానివలసలో మన్యం జిల్లా సిపిఎం తొలి కార్యదర్శి కీర్తిశేషులు రెడ్డి శ్రీరామమూర్తి 3వ వర్థంతి సభలో శ్రీనివాసరావు పాల్గొంటారు. సాయంత్రం బలిజిపేట, పెదపెంకిలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లోను, 4న కురుపాం నియోజకవర్గంలోని కొమరాడ, నాగూరు, జియ్యమ్మవలస, తుంబలిలో జరిగే ఎన్నికల ప్రచారంలోను పాల్గొంటారని వేణు తెలిపారు. ఈ సభలను సిపిఎం కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

అభ్యర్థుల ఖర్చుల పరిశీలన

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను జిల్లా వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, అనంద్‌కుమార్, ఆకాష్‌దీప్ పరిశీలించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మొదటి విడత ఖర్చుల పరిశీలనా కార్యక్రమం గురువారం జరిగింది. జిల్లా వ్యయ నోడల్ అధికారి డాక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, వివిధ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు తమ ఖర్చుల వివరాలను పరిశీలకుల ముందు ఉంచారు. వారి రిజిష్టర్లను, బిల్లులను అబ్జర్వర్లు పరిశీలించి, పలు సూచనలు చేశారు. అభ్యర్థుల ఖర్చుల పరిశీలనా కార్యక్రమం రెండో విడత ఈనెల 6న మూడో విడత 10న నిర్వహిస్తారు. కార్యక్రమంలో నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లు, పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు గుంకలాం ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

శుక్రవారం సింహాద్రి 11 కెవి నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా గుంకలాం, గుంకలాం లే అవుట్, చుట్టు ఉన్న ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపి ఇపిడిసిఎల్ ఇఇ పి.హరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

సిజేరియన్లు అధికంగా చేస్తే చర్యలు : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లాలోనిప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ ప్రసవాలపై ప్రత్యక ఆడిట్ నిర్వహించాలని, సిజేరియన్లు అధికంగా చేసున్న ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని డిఎంహెచ్ఒ ఎస్. భాస్కరరావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ ప్రసవాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రత కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు మాక్ డ్రిల్లు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వకుండా ఎప్పటికపుడు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు నివారణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

పైడితల్లమ్మ హుండీ ఆదాయం రూ.13.14 లక్షలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మార్చి 28 నుంచి మే 2 తేది గురువారం వరకు పైడితల్లి అమ్మవారి హుండీ ఆదాయం రూ.13,14,277 వచ్చింది. బుధవారం సాయంత్రం హుండీని లెక్కించినట్లు ఇఒ బి.శ్రీనివాస తెలిపారు.

కంట్రోల్ రూము పరిశీలన

విజయనగరం : కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమును జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా గురువారం సందర్శించారు. వివిధ విభాగాల ఇన్‌ఛార్జిలతో మాట్లాడి, వారు నిర్వర్తిస్తున్న విధులపై ఆరా తీశారు. మీడియా మోనటరింగ్ విభాగాన్ని సందర్శించి, ఎంసిఎంసి అనుమతులు, పెయిడ్ న్యూస్, రాజకీయ ప్రకటనలపై ఆరా తీశారు. ఎంసిసి అమలు, ఫిర్యాదుల విభాగాలకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదుదారులకు నేరుగా ఆయన ఫోన్ చేసి, వారి ఫిర్యాదుపై అధికారులు స్పందించిందీ లేనిదీ తెలుసుకున్నారు.

పొరపాట్లకు తావివ్వొద్దు

పిఒ, ఎపిఒలకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-చీపురుపల్లి

ఈనెల 13న జరిగే సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి పిఒలు, ఎపిఒలు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాల్సి వుందన్నారు. ఎలాంటి సందేహాలు వున్నా శిక్షణలో నివత్తి చేసుకోవాలని సూచించారు. పిఒ, ఎపిఒల రెండో విడత శిక్షణ కార్యక్రమాలు జిల్లాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం చేపట్టారు. రాజాం, చీపురుపల్లిలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని గరివిడి ఎస్‌డిఎస్ అటానమస్ కళాశాలలో జరిగిన చీపురుపల్లి నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో సూచించారు. ఇవిఎంల్లో ఏమైనా లోపాలుంటే మాక్ పోల్ సమయంలోనే తెలిసిపోతుందన్నారు. పిఒలు డైరీ, 17సి సక్రమంగా నింపి అందజేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటు హక్కు కలిగివున్న సిబ్బంది తమకు ఏ నియోజకవర్గంలో ఓటు వుంటే ఆ నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయొచ్చన్నారు. ఇతర జిల్లాల్లో ఓటు కలిగివున్న వారు జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియులో తమ ఓటు వేయాల్సి వుంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై కూడా సిబ్బందికి అవగాహన కల్పించాల్సి వుందన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లు, హోమ్ ఓటింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ. బి.శాంతిని అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన బాక్సులు, పోలింగ్ నిర్వహణకోసం పంపిణీకి సిద్ధం చేసిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల తహశీల్దార్‌లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధం చేసిన బ్యాలెట్ బాక్సులను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

పార్వతీపురంరూరల్: సాధారణ ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు నియమించిన సూక్ష్మ పరిశీలకుల శిక్షణ ర్యాండమైజేషన్ గురువారం పూర్తి చేశారు. కలెక్టరేట్‌లో పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహార్థ సమక్షంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులకు అవసరమైన శిక్షణా తరగతులను కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 8న ఉదయం 10నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు రెండు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులకు కలెక్టర్ వివరించారు.

అభివృద్ధి చేశా... ఆదరించండి : బొత్స

ప్రజాశక్తి - మెరకముడిదాం

ప్రజల ఆలోచనా విధానం, అభిమతం ప్రకారం నడుచుకొని అభివృద్ధి చేశానని, తనను ఆదరించండని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నరసయ్యపేట, గర్భాం , సింగవరంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాంలో కోటి రూపాయలతో పాఠశాలల అభివృద్ధి, తారు రోడ్లు, తాగునీరు అందించామన్నారు. మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల, కల్యాణ మండపం, జొన్న పరిశ్రమలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. తాను గెలిచిన వెంటనే మండలానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజు ఒక్క పైసా లంచం లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తే వాటిని కూడా ప్రజలకు అందకుండా ప్రతిపక్షం అడ్డుకుందని తెలిపారు. టిడిపి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తాడ్డి వేణుగోపాల రావు, పెదబాబు, కోట్ల వెంకటరావు, సత్తారు జగన్ మోహనరావు, బూర్లె నరేష్, పప్పల క్రిష్ణ మూర్తి, పలువురు పాల్గొన్నారు.

ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

రైళ్లలో సాధారణ భోగీలు పెంచాలి

సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రైళ్లలో సాధారణ బోగీలను పెంచి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమంలో భాగంగా ఆర్‌కె డిగ్రీ కాలేజీలో గురువారం విశ్రాంత బ్యాంకు అధికారి తాటిచెర్ల పరమహంస అధ్యక్షతన కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని శాంతియువత మార్గంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంటోందని అన్నారు. సరిపడా బోగీల్లేక తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావునప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా - టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినాహిల్స్ ,న్యూఢిల్లీ-110011. చిరునామాకు మన బాధను, డిమాండ్‌ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం పంపాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.